31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

మంగళవారం 21 జులై 2026 | పేజీలు : 8

## బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు

**జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 20 :** బాధితుల సమస్యలకు తక్షణ పరి ష్కారానికి చర్యలు తీసుకుంటూన్నామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 21 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. బాధితుల సమస్యలు తక్షణ -2లో

## వరద కాలువకు
# నీటిని విడుదల చేయాలి

- మల్యాల ఎక్స్ రోడ్డుపై రైతుల రాస్తారోకో
- మాజీ మంత్రి జీవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రవిశంకర్‌ను అడ్డుకున్న పోలీసులు





**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 20:** జగిత్యాల జిల్లా మల్యాల క్రాస్ రోడ్డు వద్ద సోమవారం మండల రైతు ఐక్య వేదిక ఆధ్వర్యంలో రైతులు ఆందోళనకు దిగారు. వరద కాలువలో వెంటనే నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్--జగిత్యాల ప్రధాన రహదా రిపై బైఠాయించి, వరి నాట్లు పరిచి సుమారు 30 నిమిషాల పాటు రాస్తా_రోకో నిర్వహించారు. దీంతో ప్రధాన రహదారిపై కొంతసేపు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు సీఐ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో మల్యాల, పెగడపల్లి ఎస్ఐలు సందీప్, కిరణ్ కుమార్ అక్కడికి చేరుకుని రైతులను ఒప్పించి రాస్తారోకోను విరమింపజే శారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, వరద కాలువలో ఇప్పటికీ నీటి విడుదల జరగకపోవడంతో పంటల సా గు తీవ్రంగా దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో సాగునీరు అందకపోతే వరితో పాటు ఇతర పంటలు కూడా ఎండిపోయే ప్రమాదం ఉందని, రైతులు భారీ నష్టాలను చవి చూడాల్సి వస్తుందని తెలిపారు. ప్రభు త్వం వెంటనే స్పందించి వరద కాలువలో నీటిని విడుదల చేసి సాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల రైతు ఐక్య వేదిక నాయకులు, రైతు సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. ఇది లా ఉండగా, రైతుల ఆందోళన సమాచా రం అందుకుని అక్కడికి బయలుదేరిన బీఆర్ఎస్ నేత, జగిత్యాల మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డిని నూకపల్లి--రాజారాం మధ్య పోలీసులు అడ్డుకున్నారు. అలాగే మాజీ ఎమ్మెల్యే రవిశంకర్‌ను కొండగట్టు వద్ద నిలిపివేశారు. అనంతరం జీవన్ రెడ్డి పోలీసులను తప్పించుకుని వీఆర్‌కే కళాశాల సమీపంలో కొద్దిసేపు ధర్నా నిర్వహించారు. అక్కడి నుంచి నూకపల్లి వరద కాలువ వద్దకు చేరుకుని కాలువ ను పరిశీలించారు. ఈ సందర్భంగా పో లీసులు జీవన్ రెడ్డిని తరలిస్తున్న క్రమం లో జీవన్ రెడ్డి ని పోలీస్ లు లక్కేళ్లడం తో అక్కడ కొంత గందరగోళ పరిస్థితి నెలకొంది. జీవన్ రెడ్డిని అక్కడినుంచి పోలీసులు జగిత్యాలకు తరలించారు.

### బండి, ఈటల మధ్య..
## సయోధ్య కుదిరినట్టేనా?



**(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్)** కేంద్ర మంత్రి బండి సంజయ్ మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ మధ్య చాలా రోజుల నుండి కొనసాగుతున్న వేడి చల్లారినట్టేనా? ఇద్దరి మధ్య సయోధ్య కుదిరినట్టేనా? అన్న చర్చ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. ఈటెల బి ఆర్ ఎస్ ను వీడి బీజేపీలో 2021లో చేరారు. హుజురాబాద్ ఉప ఎన్నికలో సంచలన విజయం సాధించారు. కానీ తదనంతరం నుండి.. బండి ఈటెల వర్గాల మధ్య పోరు తీవ్ర స్థాయికి చేరింది. బండిని రాష్ట్ర అధ్యక్ష పదవి నుండి తప్పించడంలో ఈటల కుట్ర ఉందని.. బండి వర్గం భావిస్తూ వచ్చింది. అలాగే ఈటలకు రాష్ట్ర అధ్యక్ష పదవి రాకుండా బండి అడ్డుపడుతున్నారని ఈటల వర్గం అనుమానిస్తూ వచ్చింది. దీంతో గత మూడేళ్లుగా బండి ఈటెల వర్గాల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం కొనసాగుతూ వచ్చింది. గత పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో సగం స్థానాలు బిజెపి గెల్చుకుంది. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా బిజెపి ఎదగడంలో విఫలమైందనే విమర్శలు కూడా వచ్చాయి. బిజెపిలో నాయకుల మధ్య విభేదాలు ఉన్నాయని అందుకే పార్టీ ఎదగడం లేదని క్షేత్రస్థాయిలో కార్యకర్తల్లో నుండి కూడా ఆవేదన వ్యక్తం అయింది. నేతల మధ్య విభేదాలు పార్టీని భ్రష్టు పట్టిస్తున్నాయనే విమర్శలు వచ్చాయి. అసెంబ్లీ ఎన్నికలకు మరో రెండేళ్లు సమయం ఉన్న నేపథ్యంలో ఇక్కడి బిజెపి పరిస్థితులను గుర్తించిన అధిష్టానం బండి ఈటెల మధ్య రాజీ కుదురుచేందుకు స్కెచ్ -2లో

### వృద్ధుల సంరక్షణ
## ప్రతి ఒక్కరి సామాజిక భాధ్యత

**-ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్**



**చురకలు విలేకరి, జగిత్యాల, జులై 20:** వయో వృద్ధుల సంరక్షణను ప్రతి ఒక్కరూ సామాజిక భాధ్యత గా స్వీకరిం చాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజ య్ కుమార్ అన్నారు. సోమవారం ఎమ్మె ల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా సభ్యుల సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలు విన్నారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వృద్ధుల కేసుల పరిష్కారంలో అసోసియేషన్ జిల్లా అధ్య క్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా లో ప్రతినిధులు చేస్తున్న సేవలను అభినందించారు.సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కా రంకు సాయం చేస్తున్న ఎమ్మెల్యే సంజ య్ కుమార్ కు కృతజ్ఞతలు తెలుపుతూ కొడుకులు, కోడళ్ళ చేతుల్లో నిరాదరణకు గురవుతున్న వృద్ధ తల్లి దండ్రులకు తమ అసోసియేషన్ అండగా ఉందని, వారి తరపున కేసులు నమోదు చేయించి న్యా యం జరిగేలా చూస్తున్నామన్నారు. కేసు ల పరిష్కారంలో కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా రాష్ట్రము లోనే నెంబర్ వన్ గా నిలిచిందని, ఉద్యో గుల తల్లి దండ్రుల పోషణ చట్టం తెచ్చి తెలంగాణ రాష్ట్రము దేశానికే ఆదర్శంగా -2లో

### ఎస్ఐఆర్ నమోదు శాతాన్ని
## వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్
- జగిత్యాల డివిజన్ ప్రజావాణి కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 20:** ఎస్.ఐ.ఆర్ నమోదు శాతాన్ని వేగవంతం చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను అదేశించారు. సోమవారం జగిత్యాల ఆర్డీవో కార్యాల యంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్ర మాన్ని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. ప్రజల నుండి అందుతు న్న వినతులు, ఫిర్యాదుల స్వీకరణ విధా నాన్ని పరిశీలించి సంబంధిత అధికారు లకు పలు సూచనలు చేశారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ సేవలను ప్రజల కు మరింత చేరువ చేయాలనే ఉదేశ్యం తో గత వారం నుండి డివిజన స్థాయిలో ప్రజా వాణి కార్యక్రమాలు ప్రారంభిం చింది.ఈ నేపథ్యంలో ప్రజావాణికి వచ్చే ప్రతి దరఖాస్తును సకాలంలో పరిష్కరిం చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు ఎదుర్కొంటున్న -2లో

## నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూలై 20 :** కమాన్ పూర్ మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం ముత్తారంలో దశదిన కార్యక్రమంలో కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ ఎస్ అన్వర్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.మంథని ఏముత్తారం కేశనపల్లి గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం తండ్రి చొప్పరి లింగయ్య గారు దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి జ్ఞాపకాలను, మంచితనాన్ని గుర్తుచేసుకొని వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించడం జరిగింది .మరియు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ ఎస్ అన్వర్ ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ సర్పంచ్ సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు రంగు సత్యనారాయణ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబిర్ శ్రీనివాస్,సయ్యద్ ఇక్బాల్ ఇనగంటి చిన్న రావు,మల్యాల మహేష్ గౌడ్ , చాట్ల రాయమల్లు,చాట్ల గట్టయ్య,రేకుంట్ల సందీప్ పాల్గొని నివాళులర్పించారు.

## ఆల్ఫోర్స్ అడ్వెంచర్‌లో ఫ్రెషర్స్ పార్టీ సందడి




**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూలై, 20 :** నిర్మల్ లోని దివ్య గార్డెన్ వేదికగా ఆల్ఫోర్స్ జూనియర్ ఇంటర్ కళాశాల, నిర్మల్ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఆల్ఫోర్స్ అడ్వెంచర్" ఫ్రెషర్స్ పార్టీ ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నూతన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలు, వినోదాత్మక ఆటలు, వివిధ కార్యక్రమాలతో ఆనందోత్సాహాల మధ్య వేడుకను ఆస్వాదించారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ డా. వి. నరేందర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని క్రమశిక్షణ, కృషి, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆయన ప్రసంగం విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపింది. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపల్స్, అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులతో కలిసి పాల్గొని వేడుకలను మరింత విజయవంతం చేశారు. నూతన విద్యార్థులకు ఆత్మీయ స్వాగతం పలుకుతూ నిర్వహించిన ఈ ఫ్రెషర్స్ పార్టీ అందరికీ చిరస్మరణీయమైన అనుభూతిని అందించింది.

## జగిత్యాల ముస్లిం సెంట్రల్ ఎన్నికల కమిటీ సమావేశం



**చురకలు విలేకరి, జగిత్యాల, జూలై 20 :** జగిత్యాల ముస్లిం సెంట్రల్ ఎన్నికల కమిటీ సమావేశం సోమవారం ఎన్నికల కమిషనర్ మొహమ్మద్ ఇమ్రాన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల ముస్లిం సెంట్రల్ కమిటీ నూతన అధ్యక్షుని ఎన్నికకు సంబంధించి ఎన్నిక నిర్వహణపై ఎన్నికల కమిటీ సభ్యులు చర్చించారు. ఈ సందర్భంగా ఎన్నికల కమిషనర్ మొహమ్మద్ ఇమ్రాన్ మాట్లాడుతూ జగిత్యాల ముస్లిం సెంట్రల్ ఎన్నికల కమిటీ సమావేశాన్ని నిర్వహించామని, జగిత్యాల ముస్లిం సెంట్రల్ కమిటీ నూతన అధ్యక్షుని ఎన్నికకు సంబంధించి ఎన్నిక నిర్వహణకు కమిటీ సభ్యుల అభిప్రాయాలు తెలుసుకొని, ఎన్నిక నిర్వహణకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ సమావేశంలో జగిత్యాల ముస్లిం సెంట్రల్ ఎన్నికల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ నమోదు శాతాన్ని...

**మొదటి పేజీ తరువాయి....** సమస్యలను సానుభూతితో విని, శాఖల వారీగా సమన్వయం చేసుకుని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలకు న్యాయం చేకూరేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. అనంతరం జిల్లాలో జరుగుతున్న ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ వివరాలను జగిత్యాల డివిజనల్ పరిధిలోని తహసీల్దార్ లను అడిగి తెలుసుకున్నారు. నమోదు శాతాన్ని పెంచి ప్రభుత్వం నిర్దేశించిన సమయంలోగా 100 శాతం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లు, సంబంధిత అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బండి, ఈటల మధ్య.. సయోధ్య కుదిరినట్టేనా?

మొదటి పేజీ తరువాయి.... వేసింది. బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ అభయ్ పాటిల్ అధిష్టానం ఆదేశాల మేరకు హైదరాబాదులో ఇద్దరి మధ్య సమావేశం ఏర్పాటు చేశారు. దీనికి సీనియర్ నేత లక్ష్మణ్ కూడా హాజరయ్యారు. ఇద్దరూ కలిసి పనిచేయాలని అభయ్ పాటిల్ సూచించారు. దీంతో ఇద్దరి మధ్య సయోధ్య కుదిరినట్టుగా పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే సయోధ్య నిజంగానే కుదిరిందా..? లేక ఉత్తుత్తి దేనా? భవిష్యత్తులో ఇద్దరు కలిసి పనిచేస్తారా? లేదా? ఇకముందు ఈటల రాజేందర్ హుజురాబాద్ నియోజకవర్గం పై దృష్టి సారిస్తారా? బండి ఈటల రెండు వర్గాలు ఐక్యమై పార్టీ గెలుపు కోసం పనిచేస్తాయా? అనే చర్చ రాజకీయ వర్గాల్లో విస్తృతంగా జరుగుతోంది. ఇద్దరి మధ్య సయోధ్య కుదిరిందా? లేదా? బయటకు సయోధ్య అని చెప్పా లోపల కత్తులు నూరుకుంటున్నారా? అనేది మరికొద్ది రోజుల్లో తేలనుంది. ఏది ఏమైనా ఎట్టకేలకు బండి ఈటెల మధ్య చాలాకాలంగా జరుగుతున్న ఆధిపత్య పోరుకు తాత్కాలికంగా తెర పడినట్లు అయింది. జనంలో ఇమేజి, ఫాలో యింగ్ కలిగి ఉన్న బండి ఈటెల ఇద్దరు కలిసి పార్టీ కోసం పనిచేస్తే.. రాబోయే కాలంలో మంచి ఫలితాలు ఉంటాయనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

## బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు

**మొదటి పేజీ తరువాయి...**పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్టపరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## ఉద్యమకారులు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి



**మంథని, జులై 20 (చురకల ప్రతినిధి):** తెలంగాణ ఉద్యమకారులకు ఇంటి స్థలం, ఉపాధి, వైద్యం, పెన్షన్‌తో కూడిన సమగ్ర సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ మంథని నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయం ఎదురుగా ఉన్న అమరుల జ్యోతి వద్ద కేకే కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉద్యమకారులతో సంప్రదింపుల ప్రక్రియలో భాగంగా ఉమ్మడి కరీంనగర్, మంచిర్యాల జిల్లాల ఉద్యమకారులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేకే కమిటీ సభ్యులు కేకే, ప్రొఫెసర్ కోదండరాం, రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్, అద్దంకి దయాకర్, రాములు నాయక్, మోతె శోభన్ రెడ్డి పాల్గొన్నారు. మంథనికి చెందిన ఉద్యమకారులు తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు కమిటీ ముందు హాజరై పలు సూచనలు చేశారు. ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని వారు కోరారు. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలం, నెలకు 25 వేల రూపాయల పెన్షన్, 1000 కోట్ల రూపాయలతో ఉద్యమకారుల కార్పొరేషన్ ఏర్పాటు, ఉచిత వైద్యం, ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాల్లో 20% వాటా కల్పించాలని, ఉద్యమకారుల పిల్లలకు ఉచిత విద్య వంటి సంక్షేమ పథకాలను అందించాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యమకారుల గుర్తింపు కోసం కమిటీ ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబుకు ఉద్యమకారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర కార్యదర్శి ఎక్కేటి అనంతరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వేల్పుల గట్టయ్య, ఉద్యమకారులు దేవళ్ళ విజయ్ కుమార్, కంకణాల తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

## పాత్రికేయునికి మాతృవియోగం



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూలై 20 :** హుజురాబాద్ పట్టణానికి చెందిన ఈనాడు దినపత్రిక పాత్రికేయుడు కుడిక్యాల సురేష్ బాబు తల్లి లక్ష్మి (86) ఆదివారం రాత్రి అనారోగ్యంతో కన్నుమూశారు. పట్టణానికి చెందిన పలువురు రాజకీయ ప్రముఖులు, పాత్రికేయులు ఆమె మృతికి సంతాపాన్ని కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. పలువురు ఆమె పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆమె మృతికి సంతాపాన్ని తెలిపి, ఆమె కుమారులు సురేష్ బాబు, అశోక్ బాబు, రమేష్ బాబు లను పరామర్శించారు. పలువురు ఫోన్లో పరామర్శించారు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మాజీ ఎంపీ కెప్టెన్ లక్ష్మీకాంతరావు, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్యే పార్టీ కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు, కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్, కరీంనగర్ జిల్లా జర్నలిస్టు యూనియన్ అధ్యక్షుడు గాండ్ల శ్రీనివాస్, ఐజేయూ ప్రతినిధి నగనూరి శేఖర్, గడ్డం రాజిరెడ్డి తదితరులు లక్ష్మి మృతికి సంతాపం తెలిపారు. మునిసిపల్ చైర్ పర్సన్ ఆర్ సుహాసిని, పాత్రికేయులు ఆవునూరి సమ్మయ్య, కోరెం సుధాకర్ రెడ్డి, కేసిరెడ్డి నరసింహారెడ్డి, గడ్డం ధర్మారెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కాయిత రాములు, జడల మహేష్, గడ్డం హర్షవర్ధన్, పరాంకుశం కిరణ్ కుమార్, మండల యాదగిరి, నాగార్జున నారాయణరెడ్డి, కౌన్సిలర్ కోయల్ కార్ భారతి బాలాజీ, చందా గాంధీ, హుజురాబాద్ క్లబ్ జబ్బార్, చింతల రమేష్, బండ కిషన్, వేల్పుల ప్రభాకర్, అంబటి సతీష్ తదితరులు ఆమె పార్థివ దేహం వద్ద నివాళులర్పించారు.

## వృద్ధుల సంరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక భాధ్యత

**మొదటి పేజీ తరువాయి....** నిలిపిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి లక్ష్మణ్ కుమార్ లు చిరస్థాయిగా వృద్ధుల హృదయాల్లో ఉంటారని పేర్కొన్నారు. ఈ సమావేశం లో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరీశెట్టి విశ్వ నాథము, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. సి. హన్మంత్ రెడ్డి, సహాయ అధ్యక్షులు బొల్లం విజయ్,కోశాధికారి వెల్మల ప్రకాష్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శులు ఎం. డి. యాకూబ్, సత్యనారాయణ, బాలయ్య,ధర్మపురి అధ్యక్షులు కండ్ల గంగాధర్,, కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం,మెట్ పల్లి అధ్యక్షులు వొజ్జెల బుచ్చి రెడ్డి,వివిధ మండలాల సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్స్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**-జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బి. ఎస్.లత**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 20 :** ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ బి. ఎస్ లత అదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ తో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ బి. ఎస్ లత మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లా లోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించు కోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 91 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఇదివరకు ప్రజావాణి లో వచ్చిన పెండింగ్ దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలని లేని యెడల సంబంధిత జిల్లా అధికారి బాధ్యునిగా చేస్తూ చర్యలు తీసుకుంటామని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా రెవెన్యూ అధికారి ప్రసాద్, సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యానవన పంటల సాగుపై అవగాహన

**-వేములకుర్తి,ఎర్దండి లో రైతులకు క్షేత్రస్థాయిలో శిక్షణ**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (20) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని ఎర్దండి ,వేములకుర్తి గ్రామంలో సోమవారం ఉధ్యన వన అదికారులు, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కార్యక్రమం,క్షేత్రస్థాయిలో శిక్షణ నిర్వహించారు.వాతావరణం లో ఎల్ నినో ప్రభావంతో ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక,ఆయిల్ పామ్, కూరగాయలు, డ్రిప్ పరికరాలు మొదలగు విషయాలు పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈసందర్భంగా ఉద్యాన విస్తరణ అధికారి శ్రీలత మాట్లాడుతూ తక్కువ నీటితో సాగుకు అనుకూలంగా ఉండే ఉద్యాన పంటలు కూరగాయలు, పండ్లు, పూల సాగు చెయ్యలన్నారు. తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి నిచ్చే,కూరగాయలు, పండ్లు, పూలు,ఉల్లి మొదలైన మార్కెట్ డిమాండ్ ఉన్న తోటలు సాగు చేయాలని,పంట మార్పిడి ద్వారా సంప్రదాయ వరి సాగు చేసే గ్రామాల్లో ప్రధానంగా ఆయిల్ పామ్ సాగును చేపట్టాలి. ఒకసారి ఆయిల్ పామ్ సాగు చేస్తే 30 ఏండ్ల వరకు దిగుబడి వస్తుంది. ఒక ఎకరానికి రుపాయలు 4200 రూపాయల నాలుగేండ్ల వరకు ప్రభుత్వం రాయితీ ఇస్తుంది. ఎకరానికి మొక్కల కొరకు 11001 రూపాయలు రాయితీ ఇస్తుందన్నారు.ఒక ఎకరం వరి సాగుకు ఉపయోగించే నీరు, బిందు సేద్య పరికరాలతో మూడు నుండి నాలుగు ఎకరాల వరకు ఆయిల్ పామ్ మరియు ఉద్యాన పంటలు సాగు చేపట్టవచ్చు. సూక్ష్మ సేద్య పరికరం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు వినియోగిస్తూ కూరగాయలు, పూలు, పండ్ల తోటల సాగు చేపట్టవచ్చు. డ్రిప్పు పరికరాలకు 70-90% వరకు ప్రభుత్వం రాయితీలు ఇస్తుందని క్షేతస్థాయిలో అయిల్ ఫాం పైన అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగాధర్,ఎఇఓ రవళి, డ్రిప్ ఫినో?లెక్స్ కంపెనీ డిసిఓ ప్రభాకర్,పంచాయతీ సెక్రటరీ నిరోషా ,రైతులు గుమ్మల గంగన్న తదితరులు పాల్గొన్నారు.

### ప్రతీ ఒక్కరూ సీసీ కెమెరాలు

# ఏర్పాటు చేసుకోవాలి



**-ధర్మపురి సిఐ రాం నర్సింహారెడ్డి**

**చురకలు విలేకరి, ధర్మపురి, జూలై 20 :** శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని దీనికోసం ప్రతీ ఇల్లు,వ్యాపార సంస్థల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ధర్మపురి సీఐ ఎలపాటి రాం నర్సింహారెడ్డి సూచించారు. ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి పట్టణంలో సోమవారం ఎస్సై మహేష్ తో కలిసి పలు కూడళ్ళు ,దుకాణాల సముదాయాల వద్ద సీసీ కెమెరాల పనితీరును వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యాపారులకు కీలక సూచనలు చేశారు. సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల భద్రతకు భరోసా లభిస్తుందని, దొంగతనాలు, వాహనాల అపహరణ,గొడవల వంటి నేరాలను నివారించడంతోపాటు నేరాలు జరిగిన సందర్భంలో నిందితులను త్వరగా పట్టుకోవచ్చని సీఐ రాం నర్సింహారెడ్డి పేర్కొన్నారు.

### మీరు పోలీసుల లేదా

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలా...



**-చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్**

**చురకలు విలేకరి, జగిత్యాల, జూలై 20 :** కాంగ్రెస్ ప్రభుత్వంలో అడుగ డుగునా అరెస్టులు,నిర్బంధాలు జరుగు తున్నాయని, ప్రజాస్వామ్యంలో మాట్లాడే హక్కు లేదా అంటూ చెప్పండని చొప్ప దండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మల్యాల మండలంలోని రైతులు వరుద కాలువ నీటిని విడుదల చెయ్యాలని చేస్తున్న నిరసనకు మద్దతు తెలుపడానికి వెళుతున్న తనను పోలీసులు కొండగట్టు సమీపంలో అడ్డుకోవడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కొద్ది సేపు రవిశంకర్ రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. మరోచోట జీవన్ రెడ్డిని అడ్డుకోవడంపై రవిశంకర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైన నీటిని విడుదల చేసి,రైతులను ఆదుకో వాలని డిమాండ్ చేశారు. పోలీసులు జోక్యం చేసుకొని, రవిశంకర్ ను తమ తమ వాహనంలో తరలించారు. ఇక్కడ స్తానిక నాయకులు తదితరులున్నారు.

## ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం



**చురకలు విలేకరి,ఇబ్రహింపట్నం జులై (20) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని ప్రాథమిక పాఠశాలలో బోధించే ఉపాధ్యాయులకు మూడు రోజుల అంతర్గత శిక్షణ కార్యక్రమం జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంబించారు. ఈసందర్భంగా ఇబ్రహింపట్నం మండల విద్యాధికారి బండారి మధు మాట్లాడుతూ యఫ్ఎల్ఎన్‌కు సంబంధించి మూడు రోజుల శిక్షణ కార్యక్రమం తెలుగు,ఇంగ్లీష్,గణితం పై ఉంటుందని తెలిపారు. తెలుగులో రెమిడీయల్ టీచింగ్,వాక్యాలు చదవడం,మౌఖిక పఠనం వంటి అంశాలపై, ఇంగ్లీషులో కమ్యూనికేషన్ ఇంగ్లీష్, ప్రత్యేక అవసరాల పిల్లల గురించి, డీ కోడింగ్, రైటింగ్ వంటి అంశాలపై అదేవిధంగా గణితంలో మౌఖిక గణితం,ఎ ఎక్స్ ఎల్ వంటి అంశాలపై శిక్షణ ఉంటుందన్నారు.ఈ శిక్షణలో నేర్చుకున్న విషయాలను విద్యార్థులకు ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు అందించలన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు చిన్నయ్య, ఉపాధ్యాయులు ఎమ్మార్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెస్ పోటీల్లో సత్తా చాటిన ఇబ్రహీంపట్నం విద్యార్థి



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (20) :** చెస్ ఛాంపియన్షిప్ పోటీల్లో జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రనికి చెందిన చరణి సత్త చాటింది.ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాలికల చెస్ ఛాంపియన్షిప్ పోటీల్లో మండల కేంద్రానికి చెందిన పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని చరణి ఆరో స్థానం సాధించింది.ఈ సందర్భంగా సోమవారం ఎంఈఓ మధు ఆమెకు మెమొంటో అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు చిన్నయ్య,పిఈటీ రాజు,ఉపాధ్యా యులు తదితరులు విద్యార్థినిని అభినందించారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (20) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని అమ్మకపెట్ గ్రామంలో సోమవారం మహిళా సంఘాలకు వడ్డీ రాయితీ నిధులు 2024-25 , 2025-26 సంవత్సరం కి గాను 9.5 లక్షలు విడుదల చేసి, వడ్డీ రాయితీ పరిమితి 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచినందుకు మండల సర్పంచుల పోరం అధ్యక్షులు, అమ్మక్కపేట్ సర్పంచ్ కాశిరెడ్డి భాస్కర్ రెడ్డి ముఖ్యమంత్రి ఎనుముల రెవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపియం శంకర్, పురుషోత్తం,సిఎ మాధవి మహిళా సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు నాలుకల ధోరణితో విద్యుత్ ఉద్యోగులకు ఇక్కట్లు

**-భద్రాచలం విద్యుత్ ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకుంటాం**
**-మెట్‌పల్లి డివిజన్ విద్యుత్ కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన**



**చురకలు విలేకరి, మెట్ పల్లి, జులై 20 :** విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించే ప్రయత్నాలను వెంటనే విరమించు కోవాలని విద్యుత్‌శాఖ జేఏసీ నాయకులు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కేంద్రంలో ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పుడు ఒక విధంగా మాట్లాడి, అధికారంలోకి వచ్చిన తర్వాత మరో విధంగా వ్యవహరించడం వల్ల విద్యుత్ ఉద్యోగులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రెండు నాలుకల ధోరణి కారణంగా విద్యుత్ రంగ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా మెట్ పల్లి డివిజన్ అధ్వర్యంలో సోమవారం విధ్యుత్ కార్యలయం ముందు నల్ల బ్యార్జీలతో నిరసన తెలిపారు. భద్రాచలం విద్యుత్ ప్లాంట్‌తో పాటు, తెలంగాణలోని ఇతర థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను ప్రైవేటు సంస్థలకు అప్పగించే ప్రయత్నాలను విద్యుత్ ఉద్యోగులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. విద్యుత్ రంగం ప్రజా అవసరాలకు సంబంధించిన కీలక రంగమని, దీనిని ప్రైవేటీకరిస్తే వినియోగ దారులపై అదనపు భారం పడటమే కాకుండా ఉద్యోగుల భద్రత కూడా ప్రమాదంలో పడుతుందని అన్నారు. ప్రభుత్వాలు విద్యుత్ సంస్థలను ప్రైవేటు చేతుల్లోకి నెట్టే బదులు, వాటి నిర్వహణ బాధ్యతలను ఉద్యోగులకు అప్పగిస్తే ఏడాది వ్యవధిలోనే లాభాల బాట పట్టించి చూపిస్తామని జేఏసీ నాయకులు సవాల్ విసిరారు. ఉద్యోగుల అనుభవం, నైపుణ్యం, అంకితభావం విద్యుత్ రంగాన్ని మరింత బలోపేతం చేస్తాయని వారు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం నీళ్లు నిధులు నియామకాలు అనే ఉద్యమ లక్ష్యాలతో ఏర్పడిందని గుర్తు చేసిన నాయకులు, రాష్ట్ర ఏర్పాటుకు దశాబ్దాలు పోరాడిన యువతకు తగిన ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. స్థానిక నిరుద్యోగులకు ప్రాధాన్యత కల్పించాల్సిన చోట ఇతర రాష్ట్రాలకు చెందిన వారికి అవకాశాలు ఎక్కువగా లభిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖలో ఆర్టిజన్, ఏఎన్ఎం, పీఏ, పీసీసీ వంటి విభాగాల్లో ఉద్యోగుల మధ్య వేతనాలు, హోదాలు, సౌకర్యాల్లో వ్యత్యాసాలు ఉన్నాయని, రెండు రకాల విధానాలతో ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత, పదోన్నతుల విషయంలో ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. భద్రాచలం విద్యుత్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విద్యుత్ రంగాన్ని కాపాడుకోవడం ఉద్యోగులకే కాకుండా ప్రజలందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో విద్యుత్ శాఖ జేఏసీ జిల్లా చైర్మన్ ఎండి హాజీజ్, డివిజన్ చైర్మన్ మునుగురి లక్ష్మణ్, జేఏసీ కార్యదర్శి జరుపుల హరిప్రసాద్, సామల్ల రవీందర్, బోయినపల్లి అశోక్, జిందం శంకర్, కో-కన్వీనర్ పి. రవి, బొంబాయి రఘుపతి, ఎండి కరీం, జిందం ప్రసాద్, మహేష్, గసికంటి రాము, రాజశేఖర్, జిందం శరణ్య, సాంబరి రష్మిత, లక్ష్మి తదితర విద్యుత్ శాఖ ఉద్యోగులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తిరుపతి నృత్య పోటీల్లో మెట్‌పల్లి విద్యార్థుల ప్రతిభ

**-హనుమా అవార్డుల ప్రదానం**



**చురకలు విలేకరి, మెట్‌పల్లి, జులై 20 :** ఆధ్యాత్మిక క్షేత్రం తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో అభినయ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి నృత్య పోటీలలో జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణానికి చెందిన 'మీనాక్షి నృత్య కళానిలయం'విద్యార్థులు అద్భుత ప్రదర్శనల తో ఆకట్టుకున్నారు. ఈ పోటీలలో కళానిలయానికి చెందిన 35 మంది విద్యార్థులు పాల్గొని, తమ నృత్య ప్రతిభతో ప్రేక్షకులను, న్యాయనిర్ణేతలను మంత్రముగ్ధులను చేశారు. విద్యార్థులను పోటీలకు అద్భుతంగా సిద్ధం చేసినందుకుగాను..నాట్య గురువు, నవరస నాట్యమయూరి, శ్రీవాణి, అలాగే గుర్రాల గంగాధర్‌లను అభినయ ఆర్ట్స్ వ్యవస్థాపకులు బి.ఎన్.రెడ్డిఘనంగా సత్కరించారు. శాలువాలు కప్పి, జ్ఞాపికలతో వారిని అభినందించారు. పోటీలలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన 35 మంది మెట్‌పల్లి విద్యార్థులకు నిర్వాహకులు ప్రతిష్టాత్మక హనుమా అవార్డుతో పాటు ప్రశంసాపత్రాలను అందజేశారు. తిరుపతి లాంటి వేదికపై మెట్‌పల్లి విద్యార్థులు ఇంతటి ప్రతిభ కనబరిచి అవార్డులు సాధించడం పట్ల స్థానికులు, కళాభిమానులు హర్షంవ్యక్తం చేస్తున్నారు.

# సర్వే ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**



**చురకలు విలేకరి, మల్లాపూర్, జులై 20 :** రీ సర్వే ప్రక్రియ పకడ్డందీగా చేపట్టాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సూచించారు. సోమవారం మల్లాపూర్ మండలంలోని నడికుడ గ్రామంలో నాన్ కెడస్ట్రాల్ రిసర్వే, ఎంజాయ్మెంట్ రీ సర్వే పనులను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు. గ్రామంలో ఇప్పటి వరకు ఎంత విస్తీర్ణంలో రీసర్వే పూర్తయింది, ఇంకా ఎంత పూర్తికావాల్సింది, పూర్తయ్యేందుకు ఎంత కాలం పడుతుందని రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగా మండలంలోని వివిధ గ్రామాల్లో భూ విస్తీర్ణం, సర్వే నెంబర్ల వారీగా తప్పిదాలు లేకుండా రీ సర్వేను నిర్వహించాలని భూ సమస్యలకు శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం ఈ భూ సర్వేని చేపట్టిందని కలెక్టర్ సూచించారు. జిల్లా మొదటి విడుతగా 70 గ్రామాల్లో రీ సర్వే చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించిందని ప్రస్తుతం 7 గ్రామాల్లో ఎంజాయ్మెంట్ రీ సర్వే కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి ఆర్డీవో నరసింహరావు, తహసీల్దార్ రాంచందర్, సర్వేయర్ కుమారస్వామి, సర్పంచ్ తూర్పు సమత, రాజేష్, రెవెన్యూ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, జులై 20 :** జగిత్యాల జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో సమగ్ర శిక్ష ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం పోస్ట్ కార్డులను సీఎం రేవంత్రెడ్డికి పంపించారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శి తిరుక్కో వేల శ్యాంసుందర్, అంబటి భూమేశ్వర్ లు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు, కేజీబీవీ, యుఆర్ఎస్ ఉపాధ్యాయుల సమస్యలైన సర్వీస్ రెగ్యులర్ చేయడం, హెల్త్ కార్డు మంజూరి, ప్రభుత్వ ఉద్యోగులతో సమానమైన సెలవుల మంజూరీ, కేర్ టెకర్ల నియామకం, పిఆర్సి మంజూరు తదితర సమస్యలపై వెంటనే ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని ఈనెల 23 వరకు పోస్ట్ కార్డు ఉద్యమం రాష్ట్ర ముఖ్యమంత్రికి పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు ఆనంద రెడ్డి, అంజయ్య, రవి, శివ, శిరీష, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యా సంస్థల్లో

# 100 శాతం ఫీజు రాయితీ కల్పించాలి

**-జిల్లా కలెక్టర్‌కు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నేతల వినతి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి), జులై 20 :** జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యా సంస్థల్లో 100 శాతం ఫీజు రాయితీ కల్పించేలా చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు మల్లవర్జల వంశీ విద్యానంద్, జిల్లా కార్యదర్శి నారాయణదాసు అశోక్ , తదితరులు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం వినతిపత్రం సమర్పించారు. జిల్లాలో వివిధ దినపత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాలో సుమారు 600 మందికి పైగా జర్నలిస్టులు చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నారని, ప్రభుత్వానికి-ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న తమ పిల్లలు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో చదువుతున్నారని పేర్కొన్నారు. గత కొంతకాలంగా జిల్లాలోని ప్రైవేట్ విద్యా సంస్థలు జర్నలిస్టుల పిల్లలకు ఫీజుల్లో రాయితీ కల్పిస్తున్నాయని, జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి కూడా ఈ విషయంలో సహకారం అందిస్తున్నారని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో జిల్లాలో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యా సంస్థల్లో 100 శాతం ఫీజు రాయితీ కల్పించేలా జిల్లా యంత్రాంగం చొరవ తీసుకుని విద్యా సంస్థలతో సమన్వయం చేసి నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో జాతీయ కౌన్సిల్ సభ్యులు పాలకుర్తి విజయ్ కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు టీకే శ్రీనివాస్, జిల్లా కమిటీ నాయకులు ముత్యాల నరసయ్య, జక్కుల సత్యనారాయణ, ఎండి జబ్బర్ ఖాన్, బాలసాని రాజయ్య, మంథని రమేష్, వీరమల్ల విద్యాసాగర్ రావు, ఆకుల రమేష్, తాటిపెల్లి శ్రీనివాస్, తిరుమల సురేష్, రంజిత్, జైపాల్, ఇబ్రహీం, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ధర్మపురి వాసికి ఉస్మానియా డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ అవార్డు




**చురకలు విలేకరి, ధర్మపురి, జులై 20 :** ధర్మపురి గ్రామానికి చెందిన తాటికంటే సత్యనారాయణ హైదరా బాద్ ఉస్మానియా విశ్వ విద్యాలయ అనుబంధ విభాగమైన ఫ్యాకల్టీ ఆఫ్ ఓరియంటల్ లాంగ్వేజెస్‌లో "ఈ దశాబ్ది తెలుగు పత్రికల్లో బాలసాహిత్యం-పరిశీలన. 2011-2020"అనే అంశంపై సిద్ధాంత గ్రంథాన్ని ప్రొఫెసర్ డాక్టర్ బి. ప్రేమ్‌కుమార్ పర్యవేక్షణలో పూర్తిచేసిన సందర్భం గా ఉస్మానియా విశ్వవిద్యాలయం ద్వారా డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ అవార్డును అందుకున్నారు. ధర్మపురి మేధావులు పుర ప్రముఖులు కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, సహోపాధ్యాయులు, డాక్టర్ సత్యనారాయణను అభినందించారు.

# అంతర్జాతీయ యవనికపై సిరిసిల్ల యువ తేజాలు

**-అంతర్జాతీయ స్థాయిలో అంతరిక్ష రంగ యవనిక పై సిరిసిల్ల యువ తేజాలు తళుక్కున మెరిశాయి**





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 20 :** శ్రీహరికోట షార్ కేంద్రం నుంచి నింగిలోకి శనివారం విజయ విహారం చేసిన "విక్రం" 1 ఆర్బిటాల్ వాహకం ప్రయోగంలో పాల్గొన్న ఇంజనీర్లలో సిరిసిల్లకు చెందిన ముగ్గురు ఇంజనీర్లు ఒకే కుటుంబానికి చెందిన వారు కావడం సిరిసిల్ల ప్రాంత ప్రజలకు గర్వకారణంలా నిలిచింది.సిరిసిల్ల పట్టణానికి చెందిన ఇద్దరు సోదరులు అదుప సంతోష్ కుమార్, అదుప కిరణ్ అలాగే బొమ్మ దేని నాగరాజు ఒకే కుటుంబానికి చెందిన వారు కాగా వీరంతా విక్రం 1 సక్సెస్ లో భాగస్వాములు కావడం ఇక్కడి ప్రజలను ముఖ్యంగా యువకులను విశేషంగా ఆకర్షించింది. హైదరాబాద్ కు చెందిన తొలి ప్రైవేట్ అంతరిక్ష సంస్థ "స్కై రూట్ ఏరో స్పేస్ ప్రైవేట్ లిమిటెడ్" రూపొందించిన తొలి ఆర్బిటల్ ప్రయోగ వాహకం విక్రమ్ వన్ శ్రీహరికోట సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం (షార్) నుండి దూసుకెళ్లి సక్సెస్ అయిన విషయం విదితమే . ఇది తమ మొదటి ప్రయత్నంలోనే ఉపగ్రహాలను దిగువ భూ కక్ష్య లో ప్రవేశపెట్టి చరిత్ర సృష్టించింది. భారత అంతరిక్ష ప్రయోగాల చరిత్రలో ప్రైవేటు రంగం సత్తా చాటడం ద్వారా భారత అంతరిక్ష చరిత్ర లో ఓ సరికొత్త అధ్యాయం మొదలవగా, ఈ ఆర్బిటల్ ప్రయోగంలో సిరిసిల్ల ముగ్గురు యువ ఇంజనీర్లు అంతర్భాగం అవడం ... భారత అంతరిక్ష విజయానికి తమ వంతు సేవగా అందించినట్లు అయిందని భావిస్తున్నారు. ముఖ్యంగా ఒకే ఊరు, ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు యువ ఇంజనీర్లు విశేష సేవలు అందించడం ద్వారా వీరు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ ప్రయోగంలో అదు ప సంతోష్ కుమార్ "ఏవియానిక్స్ చెక్ అవుట్ లీడ్" గా రాకెట్ ఏవియానిక్స్ వ్యవస్థల తనిఖీలు పరీక్షలు అలాగే ప్రయోగానికి ముందు కీలకమైన గ్రౌండ్ చెక్ అవుట్ కార్యకలాపాలకు నాయకత్వం వహించారు. అదుప కిరణ్ " రాకెట్ స్ట్రక్చర్ డిజైనర్" గా రాకెట్ రూపకల్పనకు సంబంధించిన డిజైన్ పనుల్లో కీలక పాత్ర పోషించారు.ఇక బొమ్మదేని నాగరాజు "ఎలక్ట్రికల్ ఇంటిగ్రేషన్" విభాగంలో రాకెట్ విద్యుత్ వ్యవస్థల సమీకరణ పనులను విజయవంతంగా నిర్వహించారు. భారత ప్రైవేట్ అంతరిక్ష రంగ ప్రపంచ వేదికపై తన సామర్థ్యాన్ని చూపడంలో విక్రమ్ వన్ ద్వారా అపూర్వ విజయాన్ని సాధించగా అందులో తమ ప్రాంతానికి చెందినవారు ఆ విజయ గాథలో తమ ప్రతిభా పాటవాలను చూపడం ద్వారా సిరిసిల్ల ఖ్యాతిని దశ, దిశలా చాటారని ఇక్కడి ప్రజలు ఆ ముగ్గురు ఇంజనీర్లను అభినందిస్తున్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 20 :** కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఆదర్శనగర్‌లో గల సాన గార్డెన్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. కమాన్‌పూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో 1979–80సంవత్సరంలో పదవ తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు ఒకే చోట కలుసుకొని సమ్మేళనం నిర్వహించుకున్నారు. అప్పటి సామాన్య శాస్త్ర ఉపాధ్యాయుడు దన్నమనేని రాజేశ్వరరావును మెమెంటో అందజేసి పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించి పాదాభివందనాలు చేశారు. ఈ సందర్భంగా 46 సంవత్సరాల తర్వాత ఈ కలయిక ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి పూర్తి బాధ్యతలు తీసుకున్న జబ్బార్ ఖాన్ కు కృతజ్ఞతలు తెలిపారు. మళ్లీ త్వరలోనే సకుటుంబ పరివారంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం చేసుకుందామని అలాగే ఎవరికైనా ఆపద వస్తే ఆదుకోవడం మనందరి ధర్మమని పేర్కొన్నారు.అలనాటి పూర్వ విద్యార్థి ఒకరికి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని తోటి విద్యార్థులు అందజేశారు.అలాగే అలనాటి ముచ్చట్లు నెమరేసుకున్నారు.ఆనందంగా ఆటపాటలతో గడిపారు.ఈ కార్యక్రమానికి లైన్స్ క్లబ్ చైర్మన్ సాన రామకృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బి రాజశేఖర్, కొలిపాక మల్లయ్య, కే ఉపేందర్, కే రాజమల్లు, దెబ్బెట రాములు, లయ శెట్టి రాజా లింగయ్య, దెబ్బెట నారాయణ, ఎం వెంకటరెడ్డి, డి రవీందర్, గుమ్మడి భూమయ్య, ఎలా పోయిన రాములు, ఎం వెంకటరెడ్డి,ముస్త్యాల రమేష్, టి సత్యనారాయణ, గుండ వెంకటరమణ, మెట్టు గోపాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అనుమతులు లేకుండా రోడ్డు డివైడర్ మధ్యలో కందకం

**-కందకం పనులను నిలిపివేసిన అధికారులు పోలీసులు**





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూలై 20 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కామారెడ్డి సిరిసిల్ల ప్రధాన రహదారిలో ఫస్ట్ బైపాస్ రోడ్డు కు ఎదురుగా డివైడర్ మధ్యలో రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విగ్రహం ఏర్పాటుకు శనివారం రాత్రి పదిన్నర గంటల ప్రాంతంలో కందకం తీశారు, గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు అనుమతులు లేకుండా ప్రధాన రహదారిలోని డివైడర్ మధ్యలో రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాజా బహద్దూర్ వెంకట్రాం రెడ్డి విగ్రహం ఏర్పాటు చేయదానికి ఆర్ అండ్ బి అధికారుల అనుమతులు లేకుండా నే శనివారం రాత్రి 10:30 గంటల ప్రాంతంలో కందకం తీస్తుండగా గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు మండల అధికారులకు స్థానిక పోలీసులకు పిర్యాదు చేశారు, వారి పిర్యాదు మేరకు పోలీసులు పనులను నిలిపి వేశారు, డివైడర్ మధ్యన విగ్రహం ఏర్పాటుకు ఆర్ అండ్ బి అధికారుల అనుమతుల కోసం రెడ్డి సంక్షేమ సంఘం ప్రతినిధులు ప్రయత్నాలు చేస్తున్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల అపూర్వ సమ్మేళనం విజయవంతం చేయండి



**చురకలు ప్రతినిధి,మంథని,జూలై 20 :** తెలంగాణ ఉద్యమకారుల సమస్యలే పరిష్కార ధ్యేయంగా ఉద్యమకారులు సోమవారం ఉస్మానియా యూనివర్సిటీలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మంథని పట్టణానికి చెందిన డాక్టర్ కావటి సతీష్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉద్యమకారుల సంఘం ఇన్చార్జిగా పాల్గొని మాట్లాడారు. సెప్టెంబర్ 16న ఓయూ ఆర్ట్స్ కాలేజ్ వేదికగా ఆత్మీయ సమ్మేళ నిర్వహించి, ఉద్యమ కార్యచరణ ప్రకటించబోతున్నట్లుగా పిడమర్తి రవి తెలిపారని సతీష్ వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారుల సమస్యలను పరిష్కరిస్తుందనే నమ్మకం ఉందని వారు తెలిపారు. ఉద్యమకారుల గుర్తింపు కోసం కమిటీ నియమించినందుకు సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి, మేనిఫెస్టో చైర్మన్ శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో 1969, 2009 ఉద్యమం లో పాల్గొన్న ప్రతి ఒక్క ఉద్యమకారులను సెప్టెంబర్ 16న నిర్వహించే అపూర్వ సమ్మేళనము కు ఆహ్వానించి గౌరవిస్తామని తెలిపారు.

## ఆలయాలకు రూ.2లక్షల 50వేల విరాళం

**-పలువురికి ఆదర్శంగా నిలిచిన పబ్బ శంకరయ్య దంపతులు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 20 :** మూడు ఆలయాలకు భారీగా విరాళం అందజేసి దైవభక్తిని చాటుకున్నారు.. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన పబ్బ శంకరయ్య గుప్తా వజ్రమ్మ దంపతులు శ్రీ వేణుగోపాల స్వామి ఆలయానికి రూ.101116, పురాతన శివాలయానికి రూ.101116, రావి చెట్టు హనుమండ్ల ఆలయానికి రూ.50116అర్చకులు హనుమండ్ల సమక్షంలో ఆలయ కమిటీ చైర్మన్ గుండం సుధాకర్ రెడ్డికి నగదు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి తాము అందించిన విరాళాన్ని వినియోగించుకోవాలని సూచించారు. విరాళం అందించిన దంపతుల పేరిట అర్చకులు ప్రత్యేక అర్చన చేసి ఆశీర్వచనాలు ఇచ్చారు.. అనంతరం శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బొమ్మ కంటి రవి గుప్తా, బొమ్మ కంటి వెంకన్న గుప్తా, తోట బాలయ్య గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## శివాపారాశక్తి పీఠంలో విశేష అభిషేకాలు హారతులు

**-శివయ్యకి పంచామృతాలు గంధం భాస్మాభిషేకాలతో ప్రత్యేక పూజలు**

**-శివ నామ స్మరణతో మారుమోగిన శివాపారాశక్తి పీఠం**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 20 :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామంలోని శివ పరాశక్తి పీఠం లో సోమవారం సందర్భంగా శివయ్యకి పంచామృతాలు గంధం భాస్మాభిషేకాలు శివ పరాశక్తి పీఠం నిర్వాహకులు కాసు మనోహర్రాజు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాలనుండి విచ్చేసిన భక్తులు భక్తిశ్రద్ధలతో అభిషేకాల్లో పాల్గొన్నారు. అభిషేకాలు అనంతరం ప్రత్యేకంగా సప్త హారతులు అన్నప్రసాద వితరణ చేశారు.

# అక్రిడిటేషన్ జాప్యంపై గళమెత్తిన జర్నలిస్టులు

**-'చలో కలెక్టరేట్' విజయవంతం చేయాలని టీయూడబ్ల్యూజే హెచ్-143 పిలుపు**
**-ఇల్లంతకుంటలో సభ్యత్వ నమోదు**
**- జిల్లా వ్యాప్తంగా ఐక్యతకు నాంది**
**-జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా**



**చురకలు ప్రతినిధి ఇల్లంతకుంట, జులై 20 :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే హెచ్-143) ఉద్యమ కార్యాచరణను మరింత వేగవంతం చేసింది. జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయడంలో జరుగుతున్న జాప్యంపై నిరసన వ్యక్తం చేస్తూ ఈనెల 21వ తేదీ మంగళవారం ఉదయం 10:30 గంటలకు జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించే "చలో కలెక్టరేట్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళ వారం ఇల్లంతకుంట మండల ప్రెస్ క్లబ్‌లో టీయూడబ్ల్యూజే హెచ్-143 సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. మండల అధ్యక్షుడు రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా పాల్గొని సభ్యత్వాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం సంఘం నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. ముఖ్యంగా అక్రిడిటేషన్ కార్డుల జారీ ఆలస్యం కావడంతో జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న జర్నలిస్టులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లేందుకు కలెక్టరేట్ ఎదుట నిరసన నిర్వహించి వినతిపత్రం సమర్పించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలు, పట్టణాల నుంచి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. జర్నలిస్టుల హక్కుల సాధనకు ఐక్యతే బలమని, సంఘం చేపట్టే ఉద్యమాలకు ప్రతి పాత్రికేయుడు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పరుశురాం, జిల్లా క్రమశిక్షణ కమిటీ సభ్యుడు రసూల్, జిల్లా కమిటీ సభ్యుడు కమటాల విజయ్, వేములవాడ ప్రధాన కార్యదర్శి అలీ, సీనియర్ పాత్రికేయుడు మోహన్‌తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు. టీయూడబ్ల్యూజే హెచ్-143 జిల్లా వ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాలను నిర్వహిస్తూ ఒకవైపు సంఘాన్ని బలోపేతం చేస్తూనే, మరోవైపు జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే ఉద్యమాలకు శ్రీకారం చుట్టడం గమనార్హం. ఇల్లంతకుంటలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమం, వెంటనే చేపట్టనున్న "చలో కలెక్టరేట్" పిలుపు జిల్లాలో జర్నలిస్టుల ఐక్యతను మరింత బలోపేతం చేసే చర్యగా భావించవచ్చు. అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం కావాలని జర్నలిస్టుల నుంచి వస్తున్న డిమాండ్‌కు ఈ నిరసన కార్యక్రమం కీలక వేదికగా మారే అవకాశం ఉంది.

# సింగిల్ విండో చైర్మన్ రేసులో రావికంటి సతీష్

**-ఈసారి ప్యాక్స్ చైర్మన్ పదవి సతీష్ సొంతం అయ్యేనా**





**చురకలు ప్రతినిధి మంథని, జులై 20 :** నమ్మకానికి నిలువెత్తు నిదర్శనం రావికంటి సతీష్. తను మంత్రి శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు అడుగుజాడల్లో నడుస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రతి గెలుపులో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారు. మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ రేసులో ప్రముఖంగా రావికంటి సతీష్ పేరు వినిపిస్తుంది.

**కాంగ్రెస్ పార్టీకి నమ్మకమైన కార్యకర్తలలో ఒకరు రావికంటి సతీష్**

మంథని ప్యాక్స్ చైర్మన్ రేసులో రావికంటి సతీష్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. 2010 సంవత్సరం నుండి కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న సతీష్, 2020లో జరిగిన సింగిల్ విండో డైరెక్టర్ ఎన్నికల్లో రిజర్వేషన్ కోటాలో పోటీ చేసి 62 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు. కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన ఏకైక డైరెక్టర్ గా రికార్డు సృష్టించారు. గత 15 సంవత్సరాలుగా పార్టీ అభివృద్ధి కోసం, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. రైతు సంక్షేమే ధ్యేయం గా పలు కార్యక్రమాలు చేపట్టారు. 2020 డిసెంబర్ 30వ తేదీన మల్లారం గ్రామంలో టి పి సి సి కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు అన్వేష్ రెడ్డి, మంథని శాసనసభ్యులు, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో కాళేశ్వరం ముంపు ప్రాంత రైతులకు న్యాయం చేయాలని చేపట్టిన రైతు యాత్రలో కీలకంగా వ్యవహరించారు.

**అధిష్టానం ఆశీస్సులు రావికంటికి దక్కేనా....**

మంత్రి శ్రీధర్ బాబు విధానాలను బలంగా సమర్థిస్తూ, ఆయన ముఖ్య అనుచరుడిగా పార్టీలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులు కచ్చితంగా తనపై ఉన్నాయని రావికంటి సతీష్ బలంగా విశ్వసిస్తున్నారు. గ్రామీణ రైతుల సమస్యలపై అవగాహన, సింగిల్ విండోలో అనుభవం ఉండటంతో చైర్మన్ పదవికి సతీష్ అత్యంత అర్హుడని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. రాబోయే చైర్మన్‌గా రావికంటి సతీష్ కు పార్టీ అధిష్టానం అవకాశం కల్పించాలని కాంగ్రెస్ శ్రేణులు కోరుతున్నాయి.

# పారిశుద్ధ్య కార్మికులకు గ్లోవ్స్ సబ్బులు కొబ్బరి నూనెలు ఇతర సామాన్లు పంపిణీ

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 20 :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల తిమ్మాపూర్ గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులకు స్థానిక సర్పంచ్ అందే సుభాష్ గ్లోవ్స్ సబ్బులు కొబ్బరి నూనెలు ఇతర సామాన్లు పంపిణీ చేశారు. గ్రామాన్ని పరిశుభ్రంగా గ్రామంలో చెత్తాచెదారము లేకుండా అపరిశుభ్రంగా లేకుండా చేయడంలో ముందు వరుసలో ఉంచడంలో కీలక భూమిక పోషిస్తున్నటువంటి పారిశుద్ధ కార్మికులు వారి యొక్క ఆరోగ్యం పట్ల గ్రామపంచాయతీ పాలకవర్గం సంపూర్ణ మద్దతు సహకారము అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జజ్జరి దేవేందర్ వార్డు సభ్యులు పంచాయతీ సెక్రెటరీ కరోబార్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## యూఏఈలో ఘనంగా బోనాలు

**-ఏమి రేట్స్ తెలంగాణ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు**
**-ముఖ్య అతిథిగా కొత్త జైపాల్ రెడ్డి**




**చురకలు ప్రతినిధి,కరీంనగర్,జూలై 20 :** విదేశాలలో కూడా బోనాలు, బతుకమ్మ వంటి సంప్రదాయ పండుగలు ఘనంగా నిర్వహిస్తూ తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు పరిచయం చేయడం అభినందనీయమని మైత్రి గ్రూప్స్ వ్యవస్థాపకుడు కొత్త జైపాల్ రెడ్డి అన్నారు. దుబాయ్‌లో ఎమిరేట్స్ తెలంగాణ కల్చరల్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మహంకాళి అమ్మవారి బోనాల మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ విదేశీగడ్డపై తెలంగాణ ఆత్మను సజీవంగా నిలుపుతున్న ఎమిరేట్స్ తెలంగాణ కల్చరల్ అసోసియేషన్ ప్రతినిధులను అభినందించారు. యూఏఈలోని రాస్‌అల్ ఖైమా మైత్రి ఫార్మ్స్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి దుబాయ్,అబుదాబి,షార్జాతో పాటు వివిధ ఎమిరేట్స్‌ల నుంచి సుమారు 400 మంది తెలంగాణ ప్రవాస భారతీయులు కుటుంబాల సమేతంగా హాజరై భక్తిశ్రద్ధలతో వేడుకల్లో పాల్గొన్నారు. ఈటీసీఏ ఆధ్వర్యంలో వరుసగా నాలుగోసారి నిర్వహించిన ఈ వేడుకలో గౌరమ్మ పూజ,బోనాల సమర్పణ,కుంకుమార్చన, మహాహారతి,దీపోత్సవం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పట్టు చీరలు ధరించిన మహిళలు తలపై బోనాలు మోసుకుంటూ నిర్వహించిన ఊరేగింపు,ఒగ్గు డోలు మోతలు, పోతురాజుల విన్యాసాలు తెలంగాణ సంస్కృతిని విదేశీ నేలపై ఆవిష్కరించాయి. ఎమిరేట్స్ తెలంగాణ కల్చరల్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కిరణ్‌కుమార్ పీచర,అధ్యక్షుడు జగదీష్ రావు మాట్లాడుతూ, విదేశాల్లో జన్మించిన భావితరాలకు తెలంగాణ పండుగల గొప్పతనాన్ని పరిచయం చేయడమే సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అనంతరం భక్తులందరికీ ప్రసాదం పంపిణీ చేసి, తెలంగాణ సంప్రదాయ వంటకాలతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. విదేశాల్లో ఉన్నామనే భావన కలగకుండా స్వగ్రామంలో బోనాలు జరుపుకున్న అనుభూతిని ఈ కార్యక్రమం కల్పించిందని తెలంగాణ ప్రవాసులు నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ ఎలిగేటి, ప్రధాన కార్యదర్శి రాణి కొట్ల, సంయుక్త కార్యదర్శి శేఖర్ గౌడ్ గుండవేని, కోశాధికారి తిరుమల్ రావు బీరెల్లి, మాజీ అధ్యక్షులు రాధారపు సత్యం, సీనియర్ సభ్యులు వెంకటేశ్వర్ రావు, ఎస్.పీ. కస్తూరి, సురేష్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు వినోద్ ఆచారి, రఘు ఎలిగేటి, రాము కందుకూరి, సామ శ్రీనివాస్ రెడ్డి, రాజేష్ పోలంపల్లి, కిరణ్ చెట్టిగారి, సారిక పీచర, మమత కస్తూరి,అన్నపూర్ణ, మౌనిక గౌడ్, మధు కుమార్, వనజ గోగుల,రనీషా,విపుల,స్వప్న,దీపిక తదితరులు, మహిళా విభాగ సభ్యులు, వాలంటీర్లు మరియు యూఏఈ నలుమూలల నుంచి వచ్చిన తెలంగాణ ప్రవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బీమా క్లెయిమ్




**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూలై,20 :** రోడ్డు ప్రమాదంలో మరణించిన కరీంనగర్‌కు చెందిన పొన్నం శ్రీకాంత్ కుటుంబానికి టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ రూ.4.5 కోట్ల భారీ బీమా పరిహారం అందజేసారు. శ్రీకాంత్ తల్లి, నామినీ అయిన పొన్నం విజయకు సంస్థ క్లస్టర్ హెడ్ వి. వినోద్, ఇతర ప్రతినిధులు ఈ చెక్కును పంపిణీ చేశారు. కరీంనగర్ బ్రాంచ్ క్లస్టర్ హెడ్ వి. వినోద్, మేనేజర్ కే. వీరస్వామి మాట్లాడుతూ కరీంనగర్‌కు చెందిన పొన్నం శ్రీకాంత్ నవంబర్ 2024లో ఏటా రూ.70 వేల ప్రీమియంతో టాటా ఏఐఏ సంస్థలో టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకున్నారు. డిసెంబర్ 2025లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన మరణించగా, సంస్థ వేగంగా స్పందించి క్లెయిమ్ ప్రక్రియ పూర్తి చేసి బాధిత కుటుంబానికి చెక్కు అందజేసింది. జీవితంలో అనుకోని విపత్తులు సంభవించినప్పుడు కుటుంబాలు ఆర్థికంగా రోడ్డున పడకుండా ఉండేందుకు టర్మ్ ఇన్సూరెన్స్ ఎంతో దోహదపడుతుందని తెలిపారు. తక్కువ ప్రీమియంతో ఎక్కువ బీమా రక్షణ లభించే ఇలాంటి పాలసీలు ప్రతి కుటుంబానికి అవసరమని, పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ముందస్తుగా బీమా రక్షణ కల్పించుకోవాలని సూచించారు.

# విద్యా పరంగా వెనుకబడిన విద్యార్థులను పైకి తీసుకురావాలి

**-హుజురాబాద్ ఎంఈఓ విడపు శ్రీనివాస్**
**-హుజురాబాద్లో ఉపాధ్యాయుల శిక్షణ ప్రారంభం**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూలై 20 :** తరగతి గదిలో విద్యార్థులంతా ఒకే రకమైన నేర్చుకునే కలిగి ఉండరని, వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిని పైకి తీసుకురావాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని హుజురాబాద్ మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ అన్నారు స్థానిక పీఎం శ్రీ ఉన్నత పాఠశాలలో మొదటి విడత మూడు రోజుల శిక్షణ కార్యక్రమం సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగాఎంఈఓ మాట్లాడుతూ.. సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం జరుగుతోందని, విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగుపరచడం, ఎఫ్ ఎన్ ఎల్ అమలు,ఎన్ఈపి 2020 లక్ష్యాల సాధన ఈ శిక్షణ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.రెమెడియల్ బోధనలో భాగంగా విద్యాపరంగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారికి ప్రత్యేకంగా ఎలా బోధించాలో ఉపాధ్యాయులు శిక్షణ శిబిరంలో రిసోర్స్ పర్సన్ వివరిస్తారని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో హుజురాబాద్ మండలం జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో ఉండేలా ఉపాధ్యాయులు కృషి చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. ఈ శిక్షణ శిబిరంలో కోర్సు కో-ఆర్డినేటర్ గా వ్యవహరిస్తున్న ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు తిరునహరి పవన్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు తీసుకున్న శిక్షణను పాఠశాలలో అమలు చేయాలని కోరారు.శిక్షణ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్స్‌గా అల్లి శ్రీనివాస్, పట్టేం శ్రీనివాస్, తంగళ్ళపల్లి శ్రీనివాస్ వ్యవహరిస్తున్నారు. మండలంలో మొత్తం 73 మంది ఉపాధ్యాయులు ఉండగా.. మండలంలోని 73 మంది ఉండగా సోమవారం 35 మంది ఉపాధ్యాయులు శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం చేయొద్దు

**-అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్**



**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూలై, 20 :** ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు.కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా,ప్రజలు విద్య,వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు,పింఛన్లు,భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను అదనపు కలెక్టర్ కు సమర్పించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ రాథోడ్ రమేష్,వివిధశాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రగ్స్‌కి దూరంగా ఉంటూ ఉజ్వల భవిష్యత్తుకై కళలు కనాలి

**-విద్యార్థుల కదలికలపై అధ్యాపకులు నిరంతరం నిఘా ఉంచాలి**
**-సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి**






**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట జూలై 20 :** విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఉజ్వల భవిష్యత్తుకై కళలు కనాలని,ఆకళల సాధనకై నిత్యం శ్రమించాలని విద్యార్థులకి డిఎస్పీ నాగేంద్రచారి సూచించారు. ఈసందర్భంగా సోమవారం రోజున తంగాళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వ్యవసాయ కళాశాలలో తెలంగాణ ఈగల్ టీమ్ ఆధ్వర్యంలో మాధక ద్రవ్యాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ...యువత మాదకద్రవ్యాల కు దూరంగా ఉండి తమ లక్ష్యాల సాధనకై నిత్యం శ్రమించాలని సూచించారు.డ్రగ్స్,గంజాయి వంటి మత్తు పదార్థాలు ఆరోగ్యాన్ని, కుటుంబాలను,భవిష్యత్తును నాశనం చేస్తాయని తెలిపారు.విద్యార్థుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని అధ్యాపకులకు సూచించారు.ఎవరైనా మాదకద్రవ్యాల విక్రయం లేదా వినియోగం గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేసి సమాజ వినాశనానికి దారి తీసే మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టడంలో ప్రతిఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు.జిల్లాలో డ్రగ్స్ లేదా గంజాయి విక్రయం, రవాణా లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా తెలంగాణ ఈగల్ ఫోర్స్ హెల్ప్‌లైన్ 8712671111కు తెలియజేయాలని కోరారు.సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో తెలంగాణ ఈగల్ టీమ్ డిఎస్పీ ఉపేందర్,ఎస్.ఐ ఉపేందర్ చారి,కళాశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఇంచార్జి డీపీఆర్ఓగా శ్రీనివాసాచారి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 20 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి డీపీఆర్ఓ గా శ్రీనివాసాచారి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిగా వ్యవహరిస్తున్న శ్రీనివాసాచారి ఇంచార్జి డీపీఆర్ఓగా బాధ్యతలు స్వీకరించి మాట్లాడారు. జర్నలిస్టులకు అందుబాటులో ఉండి.. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను చేరవేస్తామని పేర్కొన్నారు. జర్నలిస్టులు, అధికారులను సమన్వయంతో పని చేస్తూ ముందుకు వెళ్తానని తెలిపారు. అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు జారీ చేస్తామని, త్వరితగతిన కార్డులు జారీ చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఇంచార్జి డీపీఆర్ఓ స్పష్టం చేశారు.

# చెరుకు రైతులను మోసం చేయడమే కాంగ్రెస్ లక్ష్యం

**-బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు**



**చురకలు విలేకరి,మల్లాపూర్,జూలై 20 :** చెరుకు రైతులను మోసం చేయడమే కాంగ్రెస్ లక్ష్యంగా ఉందని బీజేపీ జిలా అధ్యక్షుడు యాదగిరి బాబు విమర్శించారు. సోమవారం మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట చక్కెర కర్మాగారం వద్ద బిజెపి మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చెరుకు ఫ్యాక్టరీని తెరిపించడానికి బీజేపీ పార్టీ కలిసి ఉద్యమించడానికి సిద్ధంగా ఉన్నారు. ఫ్యాక్టరీ తెరిపించడం మాతో సాధ్యం కాదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రానికి లేఖ రాసినట్లయితే, నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అర్వింద్ చొరవతీసుకొని ఫ్యాక్టరీని తెరిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. చెక్కర ఫ్యాక్టరీపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించక పోతే బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అనూప్ రావు, ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాస్, తెలంగాణ స్టేట్ కౌన్సిలర్ మెంబర్ నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షురాలు ఎర్ర లక్ష్మి, పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి సహకరించాలి



**చురకలు విలేకరి,ధర్మపురి,జూలై 20 :** నేరెళ్ల గ్రామ అభివృద్ధికి గ్రామ ప్రజలందరూ సహకరించాలని నేరెళ్ల గ్రామ సర్పంచ్ కాసరపు బాలగౌడ్ అన్నారు. సోమవారం నేరెళ్ల గ్రామంలో వివిధ గ్రామసభలు నిర్వహించారు. బాలల,మహిళ ల సభ లు నిర్వహించి వివిధ అంశాలను చర్చించారు. ముఖ్యంగా గ్రామాల్లోని తాగునీటి పారిశుధ్య పనులు రోడ్లు పాఠశాల నిర్వహణపై ప్రత్యేకంగా చర్చించి పలు తీర్మానాలను చేశారు. అనంతరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి సామూహిక భోజనం చేశారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా బోధన జరగాలని అధ్యాపకులకు సూచించారు. ఆయన వెంట ఉప సర్పంచ్ గ్రామ వార్డు సభ్యులు తదితరులున్నారు.

# మేధో వికాసానికి దోహదపడే ఆట చెస్



**చురకలు విలేకరి, రాయికల్, జూలై 20 :** విద్యార్థులకు చదువుతో పాటు మేధో వికాసానికి దోహదపడే "చెస్" ఆట అలవర్చుకోవాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్ అన్నారు. సోమవారం అంతర్జాతీయ చెస్ దినోత్సవం సందర్భంగా రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 5 చెస్ బోర్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు మాట్లాడుతూ చెస్ ఆట విద్యార్థుల్లో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, విశ్లేషణాత్మక ఆలోచన, నిర్ణయ సామర్థ్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కసపర్తి శ్రీనివాస్,కోశాధికారి సుధవేణి మురళి,క్లబ్ సభ్యులు మ్యాకల రమేష్,మచ్చ శేఖర్,ప్రధానోపాధ్యాయులు రమేష్ నర్సయ్య,పుర్రె శ్రీనివాస్,రవీందర్,రాజారెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నెపల్లి నుండి నీరు ఎత్తిపోయాలి

**-కాపర్ డ్యాం కట్టి రైతులను ఆదుకోవాలి**
**-పోలీసుల అరాచకాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం**
**-మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 20 :** కన్నెపల్లి పంప్ హౌస్ నుండి వెంటనే నీటిని ఎత్తిపోసి, కాపర్ డ్యాం నిర్మాణం చేపట్టి రైతులను ఆదుకోవాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జగిత్యాలలోని తన స్వగృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతుల ధర్నాకు సంఘీభావం తెలిపేందుకు వెళ్తున్న తమను పోలీసులు అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండించారు. 4 దశాబ్దాల రాజకీయ జీవితంలో ఇంత అప్రజాస్వామికంగా పోలీసుల ప్రవర్తన చూడలేదన్నారు. కేసీఆర్ పాలనలో 24 గంటల కరెంట్ ఉండేదని, ఇప్పుడు ప్రాజెక్టుల్లో నీరు లేకపోవడమే విద్యుత్ కోతలకు కారణమన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈర్ష్యతో కన్నెపల్లి నుండి నీటిని ఎత్తిపోవడం లేదని, ఎన్డీఎస్ఏ నివేదికలో అలాంటి నిషేధం ఎక్కడా లేదని స్పష్టం చేశారు.లక్షల క్యూసెక్కుల నీరు వృథాగా పోతోందన్నారు. కన్నెపల్లి పంప్ హౌస్ నుండి తక్షణమే నీటిని ఎత్తిపోయాలని, రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించాలన్నారు. కాపర్ డ్యాం నిర్మాణం చేపట్టాలని, మెడిగడ్డపై ఆధారపడకుండా నీటిని ఎత్తిపోసేందుకు వీలవుతుందని, దీనికి సంబంధించిన నివేదిక ఇప్పటికే ప్రభుత్వం వద్ద ఉందన్నారు. విద్యుత్ కోతలు ఆపి రైతులకు సాగుకు సహకరించాలని, పత్తి, మొక్క జొన్న పంటలు వాడిపోతున్నాయని, దుక్కి దున్నేందుకు నీరు, కరెంటు లేవన్నారు. ప్రాజెక్టుల్లో నీరు అడుగంటడంతో రాష్ట్రంలో తాగునీటి సమస్య వచ్చే ప్రమాదం ఉందని, హైదరాబాద్ వాసులు సైతం వలస వెళ్లే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఫుట్బాల్ మ్యాచ్కు 100 కోట్లు ఖర్చు చేసిన సీఎం,రైతుల కోసం 10 కోట్లు కేటాయించలేరా అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ప్రజల గొంతు వినిపించేందుకు బీఆర్ఎస్ వెనకడుగు వేయదని హెచ్చరించారు.

# గోదావరి తీరాన జ్ఞాన గంగ

**-ధర్మపురి ప్రాంత విద్యాభివృద్ధికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అవిరళ కృషి : ఉన్నత విద్యకు సరికొత్త ఊపిరి**



**- రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్... 9440595494**

తెలంగాణ రాష్ట్రంలోనే కాక యావత్ దక్షిణ భారత దేశంలోనే అత్యంత ప్రాచీనమైన, విశిష్టమైన గోదావరీ తీరస్థ పవిత్ర తీర్థం, దివ్య క్షేత్రంగా జగిత్యాల జిల్లాలోని ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం విరాజిల్లుతోంది. వేలాది సంవత్సరాల ఘనమైన ఆధ్యాత్మిక, సాంస్కృతిక, ఐతిహాసిక, చారిత్రక నేపథ్యం కలిగిన ఈ పవిత్ర పుణ్యక్షేత్రం జ్ఞానానికి, సాహిత్యానికి కూడా అనాదిగా ఒక దివ్య నిలయంగా విరాజిల్లింది. ఇంతటి చారిత్రక ప్రాధాన్యం కలిగిన ధర్మపురి నియోజకవర్గ విద్యా చరిత్రలో ప్రస్తుతం ఒక సువర్ణాధ్యాయం లిఖించ బడ బోతోంది.ధర్మపురి ప్రాంత రూపురేఖలను మార్చేలా, ఇక్కడి విద్యావిధానానికి నూతన జవజీవాలు అందిస్తూ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ చేస్తున్న నిరంతర, నిరుపమాన కృషికి మరో అద్భుతమైన, అపూర్వమైన మైలురాయి లాంటి ఫలితం లభించింది. ధర్మపురికి ఎంతో కాలంగా కలగా మిగిలిపోయిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకులు, పరిపాలనా సిబ్బంది నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత వేగంగా ముందడుగు వేసింది. శుక్రవారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ధర్మపురి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఏకంగా 29 అధ్యాపక పోస్టులను భర్తీ చేయడానికి క్యాబినెట్ అధికారికంగా ఆమోదం తెలపడం ఈ ప్రాంత ఉన్నత విద్యా రంగంలోనే ఒక చారిత్రాత్మక మలుపుగా నిలిచింది. ఎన్నో సంవత్సరాలుగా ఉన్నత చదువుల కోసం కరీంనగర్, జగిత్యాల లేదా హైదరాబాద్ వంటి దూర ప్రాంత పట్టణాలకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్న గ్రామీణ, పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల పాలిట ఈ నిర్ణయం ఒక సంజీవనిలా మారింది.ఈ అపూర్వమైన అవకాశాన్ని సాకారం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఈ సందర్భంగా ప్రత్యేకంగా తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియ జేశారు. ఎన్నికల సమయంలో ధర్మపురి నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలలో ఉన్నత విద్యా సంస్థల విస్తరణకు,గ్రామీణ యువతకు నాణ్యమైన చదువును దరిచేర్చడానికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అగ్రతాంబూలం ఇచ్చారు.తాను ఇచ్చిన ప్రతి ఒక్క మాటను అక్షరాలా నెరవేరుస్తూ, హామీలను ఒక్కొక్కటిగా ఆచరణాత్మక కార్యరూపంలోకి తీసుకువస్తున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ నిబద్ధతపై నియోజకవర్గ వ్యాప్తంగా అపారమైన ప్రజాదరణ, హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. భారతీయ సనాతన సాంప్రదాయాలకు, ఆర్ష విద్యా సభ్యతా సంస్కృతులకు అనాదిగా ఆలవాలమైన ధర్మపురి క్షేత్రంలో ఒక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలన్నది ఇక్కడి ప్రజల చిరకాల ఆకాంక్ష. ఆ ఆకాంక్షను కేవలం ఒక కోరికగా వదిలేయకుండా, మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ప్రత్యేక చొరవ తీసుకుని, సచివాలయ స్థాయి నుండి ముఖ్యమంత్రి కార్యాలయం వరకు నిరంతరం సమన్వయం చేసుకుంటూ కళాశాల మంజూరుకు అహర్నిశలు శ్రమించారు. కేవలం ఒక కళాశాల భవనాన్ని లేదా సంస్థను ఏర్పాటు చేయడంతోనే తన బాధ్యత ముగిసి పోలేదని భావించిన మంత్రి, విద్యార్థులకు నిజమైన ప్రయోజనం చేకూరాలంటే అక్కడ పూర్తిస్థాయి అధ్యాపక బలం, మౌలిక వసతులు, ఆధునిక ప్రయోగశాలలు, సమగ్ర గ్రంథాలయం ఉండాలని గట్టిగా సంకల్పించారు.అందుకోసమే ప్రత్యేకంగా కృషి చేసి, ఏకంగా 29 మంది అధ్యాపక పోస్టుల భర్తీకి క్యాబినెట్ ఆమోదం లభించేలా చేయడంలో ఆయన చూపిన చొరవ నిజంగా అసమానమైనది, అనన్య సామాన్యమయినది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అభ్యర్థనలోని న్యాయాన్ని, ధర్మపురి ప్రాంత అవసరాన్ని గుర్తించి సానుకూలంగా స్పందించడంతో ఈ ప్రాంత విద్యారంగంలో ఒక సరికొత్త అధ్యాయం ప్రారంభమైంది.ధర్మపురి వంటి చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యం కలిగిన ప్రాంతంలో ఉన్నత విద్యా సంస్థ ఏర్పడటం అనేది కేవలం ఒక ప్రభుత్వ సిమెంట్ భవనం నిర్మాణం మాత్రమే కాదు. అది మొత్తం ప్రాంత సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక సమ్మిళిత అభివృద్ధికి వేసిన ఒక బలమైన పునాది. ఉన్నత విద్య స్థానికంగా అందుబాటులోకి వస్తే, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు తమ సొంత గ్రామాలు, ఇళ్ల నుంచే డిగ్రీ విద్యను నిశ్చింతగా అభ్యసించగలుగుతారు.అన్నింటికంటే మిన్నగా, గ్రామీణ ప్రాంత బాలికలకు తమ ఇంటి చెంతనే సురక్షితమైన వాతావరణంలో ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం లభించడం వల్ల మహిళా సాధికారతకు, విద్యా అవకాశాల విస్తరణకు ఇది ఒక పెద్ద పీట వేసినట్లయింది.ఈ విద్యా ప్రాజెక్టుకు మరో విశేషమైన అంతర్జాతీయ స్థాయి బలం చేకూర్చడంలో కూడా మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తనదైన పరిపాలనా దక్షతను చాటుకున్నారు. కళాశాల శాశ్వత భవన నిర్మాణానికి ప్రముఖ ప్రభుత్వ రంగ సంస్థ అయిన హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ సామాజిక బాధ్యతా నిధుల నుండి రూ.10 కోట్ల భారీ ఆర్థిక సహాయం అందించేలా ఒప్పందం కుదరడం మంత్రి అడ్లూరి గారి దార్శనికతకు ఒక నిదర్శనం. కేవలం ప్రభుత్వ నిధులపైనే ఆధారపడకుండా, ఇలాంటి పెద్ద కార్పొరేట్ సంస్థల సామాజిక నిధులను సమర్థంగా రాబట్టి విద్యా మౌలిక వసతులను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయాలన్న దిశలో ఇదొక ఆదర్శప్రాయమైన చర్యగా నిలిచింది. దశాబ్దాల క్రితమే సంస్కృతం, తెలుగు, ఆంగ్ల భాషలలో అద్భుతమైన విద్యాబోధన అందిస్తూ వేలాది మంది మహోన్నత పండితులను, మేధావులను దేశానికి అందించిన ఘన చరిత్ర 'శ్రీ లక్ష్మీ నరసింహ సంస్కృతాంధ్ర డిగ్రీ కళాశాల'కు ఉంది. ఈ సంస్థ ధర్మపురి విద్యా, సాంస్కృతిక చరిత్రలో ఒక చెరగని ముద్ర వేసింది. వేద, సంస్కృత, తెలుగు సాహిత్య సంప్రదాయాలకు ధర్మపురి క్షేత్రం శతాబ్దాలుగా ప్రసిద్ధి గాంచింది. ఒకవైపు 21వ శతాబ్దపు ఆధునిక, సాంకేతిక సమాజానికి అనుగుణంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సకల సదుపాయాలతో బలోపేతం చేస్తూ, మరోవైపు ధర్మపురి ప్రాచీన విద్యా సంప్రదాయానికి నిలువెత్తు ప్రతీకగా నిలిచిన సంస్కృతాంధ్ర కళాశాలను పరిరక్షించేందుకు ఏకకాలంలో ద్విముఖ వ్యూహంతో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ చర్యలు చేపట్టడం నిజంగా అభినందనీయం. ఆధునిక శాస్త్ర సాంకేతిక విద్యతో పాటు మన సంస్కృతిని, భారతీయ భాషలను, సాహిత్య సంప్రదాయాలను కాపాడుకోవడం ద్వారానే సమగ్ర మానవాభివృద్ధి సాధ్యమవుతుందనే ఉన్నతమైన సమన్వయ దృష్టి ఇక్కడ ప్రతిబింబిస్తోంది.

# ఎల్‌నినో నేపథ్యంలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు



**-జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 20 :** ఎల్ నినో నేపథ్యంలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం జగిత్యాల పట్టణ అభివృద్ధి పై అదనపు కలెక్టర్ రాజా గౌడ్, మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, కమిషనర్ సత్య ప్రణవ్ లతో ఎమ్మెల్యే చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎల్ నినో నేపథ్యంలో జగిత్యాల పట్టణంలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.మున్సిపల్ బావులు, చెరువును సందర్శించి చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.డంపింగ్ యార్డు విషయంలో,ఎస్పీ నిర్వహణ పై,పట్టణంలో చట్టవిరుద్ధ నిర్మాణాల విషయంలో ముందస్తు నోటీసులు అందించి చర్యలు తీసుకోవాలని సూచించారు.మున్సిపల్లో ఏఈ, మేనేజర్ పోస్టుల భర్తీ త్వరితగతిన చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు గట్టుసతీష్ పాల్గొన్నారు.

# జనహృదయనేత "ముద్దసాని"



**-ప్రజా సంఘాల నేత పోలాడి రామారావు**

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూలై 20 :** 29ఏళ్లకే ఎమ్మెల్యే గా, 30ఏళ్లకే ఉమ్మడి రాష్ట్ర మంత్రిగా పనిచేసే ముద్దసాని దామోదర్ రెడ్డి హుజురాబాద్ ప్రాంతంలో చరిత్ర సృష్టించారని ప్రజాసంఘాల నేత పోరాడి రామారావు అన్నారు. ముద్దసాని దామోదర్ రెడ్డి 70వ జయంతి సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ముద్దసాని దివంగత టిడిపి అధినేత, నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ మంత్రి వర్గంలో కరవు, భూగర్భ గనుల శాఖల మంత్రి గా, తదనంతరం చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో ప్రభుత్వ సర్వీసుల,సాంకేతిక విద్యా శాఖ, రవాణా శాఖ మంత్రి గా పని చేసి కమలాపూర్ నియోజకవర్గం తో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అభివృద్ధికి విశేష సేవలు అందించారని అన్నారు. నిత్యం సామాన్యులకు, పేద, బడుగు బలహీన వర్గాలకు,రైతులకు, యువతకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి అవిశ్రాంతంగా ముద్దసాని కృషి చేశారన్నారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకునే వారని, జిల్లా టైగర్ గా డేరింగ్, డాషింగ్ డైనమిక్ లీడర్ గా "దామన్న"గా జిల్లా ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. హుజురాబాద్ ప్రాంతంలో కమాండ్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ కింద అన్ని రోడ్లను నిర్మించారని గుర్తు చేశారు. ఎవరికి ఆపద ఉన్న ఆయన సొంతంగా జీపు నడుపుకుంటూ వచ్చేవారని గుర్తు చేశారు. అనతి కాలంలోనే ఆయన జనహృదయనేతగా గుర్తింపు పొందారని అన్నారు. ఇప్పటికీ ప్రజలు ఆయనను ప్రతిరోజు గుర్తు చేసుకుంటారంటే ఆయన ప్రభావం అర్థం చేసుకోవచ్చని తెలిపారు. దామోదర్ రెడ్డి లాంటి నాయకులు నేడు అరుదు అని, ఎందరో సామాన్య కార్యకర్తలను నాయకులు గా ఎమ్మెల్యే లుగా తీర్చి దిద్దిన ఘనత దామోదర్ రెడ్డిదని, ఆయన జీవితం అందరికి స్ఫూర్తి దాయకమని ఆయన ఆశయాలను పాటిస్తూ ఆయన బాటలో నడవడమే నిజమైన నివాళి అని పోలాడి రామారావు నివాళి అర్పించారు.